**(101TL21)**

M.A. DEGREE EXAMINATION, FEBRUARY 2024.

First Semester

Telugu

CLASSICAL LITERATURE

Time : Three hours Maximum : 70 marks

1. ఈ క్రింది వానిలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య రాయండి.

(1 × 12 = 12)

(a) అతిరుచిరాగతుండయిన యాతనికిన్ హృదయప్రమోదమా
తతముగ నవ్వనంబున లతాలలనల్ మృదులానిలాపవ
ర్జితకుసుమాక్షతావళులు సేసలు వెట్టినయట్టిరైరి సం
పతదళినీ నినాదమృదుభాషల దీవన లొప్ప నిచ్చుచున్.

(b) కనుగొనికోపవేగమున ఁగన్నులనిప్పులురాల నంగము
ల్గనలగ సాంద్రఘర్మ సలిలంబులు గ్రమ్మనితాంతదంతపీ
డనరటదాస్యరంగ వికటభ్రుకుటీ చటులప్రవృత్తన
ర్తనఘటనా ప్రకార భయదస్ఫు రణాపరిణద్ధ మూర్తియై.

2. ఈ క్రింది వానిలో ఐదింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి:

(5 × 2 = 10)

(a) మునిశక్తికెంతయుఁజోద్యమంది

(b) ఉగ్రతంబమ్మినయట్టికోపపరుపాలికి భామలువోవనోడరే

(c) తల్లి గల్గిన నేల తపసిగానిచ్చు

(d) సాకించి పెనుపదే జననిగల్గినను

(e) సైరింపనోపఁబచ్చ విలుతుతూపులతాకున కలరుబోఁడి

(f) నాబుద్ధివినవయ్య తమక ముడిగి

(g) అన్యులయందులేదింతనిక్కువము మహీతలేశ

(h) మంత్రార్థన బ్రాతిగఁజేకొనక యునికిపాడియెనీకున్

(i) కంచిఁదెప్పలఁదేల్చెనకాల వృష్టి

(j) కీర్తికాయంబుఁగైకొంట కార్తియేల

3. ఈ క్రింది వానిలో నాల్గింటికి వ్యాసరూప సమాధానాలు రాయండి :

(4 × 12 = 48)

(a) పాఠ్యభాగమాధారంగా నన్నయ అక్షర రమ్యతను పేర్కొనండి.

(b) శకుంతలోపాఖ్యానమాధారంగా నన్నయ పాత్రచిత్రణా వైశిష్ట్యాన్ని నిరూపించండి.

(c) ''బెజ్జమహాదేవికథ'' ఆధారంగా పాల్కురికి సోమన భాషావైవిధ్యాన్ని పేర్కొనండి.

(d) పాఠ్యభాగమాధారంగా తిక్కననాటకీయతను పరిశీలించండి.

(e) పాఠ్యభాగమాధారంగా కీచకుని గుణగణాలను వివరించండి.

(f) సావిత్ర్యుపాఖ్యానమాధారంగా ఎర్రన కవితా వైశిష్ట్యాన్ని తెలపండి.

(g) పాఠ్యభాగమాధారంగా సావిత్రి గుణశీలాలను విశదీకరించండి.

(h) సిరియాళునికథ ఆధారంగా శ్రీనాథుని భక్తి తత్త్వాన్ని పేర్కొనండి.

---

**(102TL21)**

M.A. DEGREE EXAMINATION, FEBRUARY 2024.

First Semester

Telugu

INTRODUCTION TO GENERAL LINGUISTICS

Time : Three hours | Maximum : 70 marks

ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. భాషను నిర్వచించి, భాషోత్పత్తివాదాలను వివరించండి.

2. భాషాశాస్త్రం గురించి ప్రాచ్య–పాశ్చాత్య భాషాపండితుల కృషిని పరిశీలించండి.

3. తులనాత్మక భాషాశాస్త్రం గురించి సమీక్షించండి.

4. జన్య జనక సంబంధ మూలకంగా భాషలను వర్గీకరించండి.

5. భౌగోళిక సంబంధ మూలకంగా భాషలను వర్గీకరించండి.

6. వాగవయవాల విధానాన్ని నిరూపించండి.

7. భాషాధ్వనుల ఉత్పత్తిని తెల్పి, వాటిని వర్గీకరించండి.

8. ధ్వని, వర్ణం, సవర్ణాలను నిర్వచించి, వర్ణనిర్ణయ విధానాన్ని పేర్కొనండి.

9. పదం–పదాంశాలను నిర్వచించి, పదాంశాలలోని రకాలను విశదీకరించండి.

10. వాక్యాన్ని నిర్వచించి, తెలుగు వాక్యం విధివిధానాలను విశ్లేషించండి.

———————

**(103TL21)**

M.A. DEGREE EXAMINATION, FEBRUARY 2024.

First Semester

Telugu

HISTORY OF TELUGU LITERATURE – I

Time : Three hours Maximum : 70 marks

ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. వాఙ్మయ, సారస్వత, సాహిత్య శబ్దార్థాల పుట్టుక–వికాసాలను పరిశీలించండి.

2. యుగ విభజన పద్ధతులను పేర్కొనండి.

3. క్రీ.శ.1000 సంవత్సరాలకు పూర్వపు తెలుగు భాషా – సాహిత్యాల స్థితిగతులను సమీక్షించండి.

4. నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని వివరించండి.

5. జానుతెనుగు స్వరూప స్వభావాలను తెలియజేయండి.

6. నన్నెచోడుని కుమార సంభవం ప్రథమాంధ్ర ప్రబంధమా? పరిశీలించండి.

7. తిక్కన హరిహరనాథ తత్త్వాన్ని నిరూపించండి.

8. ''ప్రబంధ పరమేశ్వరుని సూక్తివైచిత్రి''ని వివరించండి.

9. శ్రీనాథుని కవితాశైలిని సమీక్షించండి.

10. పోతన భక్తితత్త్వాన్ని భాగవతమాధారంగా పేర్కొనండి.

———————

**(104TL21)**

M.A. DEGREE EXAMINATION, FEBRUARY 2024.

First Semester

Telugu

BALAVYAKARANAM – I

Time : Three hours　　　　Maximum : 70 marks

1. ఈ క్రింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి :

(2 × 10 = 20)

(a) బాల వ్యాకరణ నామసార్థక్యాన్ని పేర్కొనండి.

(b) సంజ్ఞా పరిచ్ఛేదంలోని సంజ్ఞలను సమీక్షించండి.

(c) సంధిని నిర్వచించి, స్వర సంధులను వివరించండి.

(d) ఔపవిభక్తికాన్ని నిర్వచించి, ఔపవిభక్తిక రూప విధానాన్ని విశదీకరించండి.

2. ఈ క్రింది వానిలో నాలుగు సూత్రాలను వ్యాఖ్యానించండి :

(4 × 5 = 20)

(a) యకారంబును, వువూవొవోలును దెలుగు మాటలకు మొదట లేవు.

(b) ఆర్య వ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు

(c) ఇఃకాదులకుఁదప్ప ద్రుత ప్రకృతికములకు సంధిలేదు.

(d) ద్రుతంబునకు సరళ స్థిరంబులు పరంబులగు నపుడు లోప–సంశ్లేషంబులు విభాషనగు.

(e) బహుత్వంబున ద్వితీయాది విభక్తులకు లడాగమంబగు.

(f) ఒకానొకచోమహత్త్వంబునందు మతుప్తకారంబున కానాదేశంబు విభాషనగు.

(g) మహత్తులగు మగాదులకుంగయిరాదులకును డుజ్జగు నుత్వంబుగాదు.

(h) సమాన పదంబునందు సంయోగంబు పరంబగు నపుడెల్లచో ఖండబిందువునకుం బూర్ణంబగు.

3. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి :
(2 × 5 = 10)

(a) ఉపధయనగాఁదుది వర్ణమునకు ముందువర్ణము.

(b) ప్రథమేతర విభక్తి విధినిరవకాశంబు గావున దీనిని బాధించెడిని.

(c) సర్వత్రయనుట నగాగమ బాధనార్థము.

(d) తత్సమంబులం గోటిపిప్పలి శబ్దంబులకీకార్యంబు చూపట్టెడు.

4. ఈ క్రింది వానిలో నాల్గింటికి రూపనిష్పత్తులను పేర్కొనండి :

(4 × 2½= 10)

(a) కందోయి

(b) కఱకుటమ్ము

(c) క్రొగ్గండి

(d) కట్టకడ

(e) రామునికిని

(f) రాములచేతను

(g) బాలురను

(h) గండంబ్రడు

5. ఈ క్రింది పారిభాషిక పదాలలో నాల్గింటిని వివరించండి :

(4 × 2½= 10)

(a) సంధి

(b) ఆగమము

(c) క్త్వార్థము

(d) సంశ్లేష

(e) కర్మధారయము

(f) మహత్తు

(g) డుమంతము

(h) నామము

---

**(105TL21)**

M.A. DEGREE EXAMINATION, FEBRUARY 2024.

First Semester

Telugu

MODERN TRENDS IN TELUGU POETRY – I

Time : Three hours Maximum : 70 marks

ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. భావ కవిత్వం ప్రాదుర్భావ వికాసాలను వివరించండి.

2. తెలుగులో ప్రకృతి కవిత్వం తీరుతెన్నులను పేర్కొనండి.

3. తెలుగులో దేశభక్తి కవిత్వ ప్రాధాన్యాన్ని పరిశీలించండి.

4. సంఘ సంస్కరణ కవిత్వం పరిణామ వికాసాలను తెలపండి.

5. తెలుగులో స్మృతిగీతాల వికాసాన్ని విశదీకరించండి.

6. అభ్యుదయ కవిత్వ లక్షణాలు తెల్పి, దాని పరిణామాన్ని పేర్కొనండి.

7. హేతువాదాన్ని నిర్వచించి, దాని పుట్టుపూర్వోత్తరాలను సమీక్షించండి.

8. తెలుగులో దిగంబరకవిత్వం నిర్మాణాన్ని నిరూపించండి.

9. విప్లవకవిత్వ లక్షణాలు తెల్పి, దాని వికాసాన్ని వివరించండి.

10. ఈ క్రింది కవులలో ఇద్దరిని గురించి రాయండి.

    (a) గురజాడ అప్పారావు

    (b) దేవంకొండ బాలగంగాధరతిలక్

    (c) గుంటూరు శేషేంద్రశర్మ

    (d) నగ్నముని

———————